# అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 14-10- 2026 సంపుటి : 6 సంచిక : 242 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00




## విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో దర్శనానికి విచ్చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

# ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డితో నిజామాబాద్ జిల్లా నాయకుల భేటీ..



నిజామాబాద్ **అభ్యుదయం**

ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు భేటీ అయ్యారు. ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో, రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి జిల్లా నాయకులతో ముఖ్యమంత్రిని కలిశారు.ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో నిర్వహించిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,మంత్రులు,పార్టీ నాయకులు ఢిల్లీకి వెళ్లిన విషయం తెలిసిందే.నేపథ్యంలో ముఖ్యమంత్రి నివాసంలో నిజామాబాద్ జిల్లా నాయకులు ఆయనతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితులు,కాంగ్రెస్ పార్టీ బలోపేతం,జిల్లాలో పార్టీ కార్యకలాపాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అరికెల నర్సారెడ్డి, నగేష్ రెడ్డి,సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు

# గుడ్ న్యూస్

### రూ.204 కోట్ల స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అభ్యుదయం**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త చెప్పింది. పోస్ట్ మెట్రిక్యులేషన్ విద్యార్థులకు రూ. 204.40 కోట్ల స్కాలర్‌షిప్ నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్కాలర్‌షిప్ వివరాలను సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు.2026--27 విద్యా సంవత్సరానికి గానూ.. 32,976 మంది విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం

మిగతా 2లో

# నేడు అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు



**హైదరాబాద్ సిటీ:**

హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ స్టేడియంలో ఇండియా-వెస్టిండీస్ మధ్య జరుగుతున్న నాలుగో టీ-20 నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు మెట్రో రైళ్లను నడిపించనున్నారు. ఈ మేరకు రోడ్లపై ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాగోల్-రాయదుర్గం కారిడార్‌లోని ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్‌ఐ స్టేషన్లను రాత్రి వరకు తెరిచి ఉంచనున్నారు. చివరి రైలు ఈ రెండు స్టేషన్ల నుంచి రాత్రి 12 గంటలకు బయలుదేరుతోందని ఎల్అండ్‌టీ అధికారులు తెలిపారు.

# 15, 16 తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు



సీఈవో సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, అభ్యుదయం**

: రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఈ నెల 15, 16 తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని సీఈవో సీ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో పేర్లు లేని వారు, ఇప్పుడే 18 ఏండ్లు నిండిన వారు పోలింగ్ కేంద్రాల నిర్వహించే క్యాంపుల్లో ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు సమర్పించాలని మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

# ఆ భూములను జీవో-134 పరిధిలోకి తేవాలి

- ఆ 2,006 ఎకరాలపైనా విచారించండి..
- ఆ భూములను జీవో-134 పరిధిలోకి తేవాలి
- ఆర్టికల్14కు విరుద్ధంగా దేవసేన కమిటీ
- స్పందించకుంటే హైకోర్టును ఆశ్రయిస్తాం
- బీఆర్ఎస్ నేతల భూములపైనే విచారణా?
- పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్




మిగతా 2లో

హైదరాబాద్, **అభ్యుదయం**

సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన 25 మంది వ్యక్తుల పేర్లతో ఉన్న 2006 ఎకరాల భూములపైనా జీవో-134 పరిధిలోకి తీసుకొచ్చి విచారణ జరుపాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకుల భూముల వివరాలను పరిశీలించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు ప్రవీణ్‌కుమార్ లేఖ రాశారు. హైదరాబాద్ తెలంగాణభవన్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలోనేఆ లేఖపై సంతకం చేశారు. ఆ 2006 ఎకరాల భూముల వివరాలను సర్వేనంబర్లతో సహా ఆయన మీడియాకు వెల్లడించారు. తన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.



2లో

# క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన

- 47 అంతస్తులు.. 206 మీటర్ల ఎత్తుతో టీ1, టీ2 టవర్ల నిర్మాణం
- 11 ఎకరాల్లో 37.48 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు
- ట్విన్ టవర్స్ అందుబాటులోకి వస్తే 25 వేల మందికి ఉపాధి
- మంత్రి నారాయణ

## గ్రామీణాభివృద్ధికి రహదారుల

# బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**అమరావతి, అభ్యుదయం**

గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ, ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నాలుగు లేన్స్ రహదారిని అభివృద్ధి చేసి

# మడ అడవుల సంరక్షణతోనే మానవమనుగడ కు భరోసా




- ప్రకృతి సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత
- వృక్ష సంపద పరిరక్షణకు వాల్టా చట్టం పటిష్టంగా అమలు చేస్తాం
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ నాగబాబు

2లో

## ఏపీ-తమిళనాడు ముఖ్యమంత్రులు

# చంద్రబాబు-విజయ్ భేటీ

ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.

ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.

## క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన

అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం టెక్నాలజీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా మరో కీలక అడుగు పడింది. ఉద్దండరాయునిపాలెంలోని క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్స్ (టీ1, టీ2) నిర్మాణానికి రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కనే 11 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ రెండు టవర్లు అమరావతికి తలమానికంగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. క్వాంటం వ్యాలీలోని మొత్తం 50 ఎకరాల విస్తీర్ణంలో భాగంగా 11 ఎకరాల్లో ట్విన్ టవర్స్ నిర్మాణం చేపట్టనున్నారు. టీ1, టీ2 టవర్లను ఒక్కొక్కటి 47 అంతస్తులతో, 206 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నారు. ఈ రెండు టవర్లలో కలిపి మొత్తం 37,48,847 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణం ఉండనుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పరిశోధనలు, నూతన ఆవిష్కరణలకు అవసరమైన సదుపాయాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఆధునిక కార్యాలయ ప్రాంగణాలను (రెడీ టు ఫ్యూచర్ వర్క్ స్పేస్‌లు) ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

**క్వాంటం వ్యాలీలో మొత్తం 8 టవర్లు:**

క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. తాజాగా శంకుస్థాపన చేసిన ట్విన్ టవర్స్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సుమారు 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు.

## విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్

విజయవాడ, కృష్ణమ్మ పరవళ్లు తొక్కే పున్నమి ఘాట్ వేదికగా జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలకు మంగళవారం ప్రత్యేక కళ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రతిభతో పున్నమి ఘాట్ సందడిగా మారింది. ముఖ్యమంత్రులు ఇద్దరూ ఒకే వేదికపైకి రావడంతో అభిమానులు, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు విజయవాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రసంగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు.తమిళనాడు సీఎం దళపతి విజయ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనడం, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు ఆహ్వానం పలికి, అపారమైన అభిమానాన్ని చూపించిన విజయవాడ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నదుల అనుసంధానంపై చర్చించేందుకు విజయవాడకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ విజయవాడ.. మీ అభిమానానికి, నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూవిజయవాడ ఉత్సవ్‌కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే పార్టీని స్థాపించి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం విజయ్ సాధించిన విజయమని పేర్కొన్నారు.

రాష్ట్రాలు వేరైనా తమ అభిమతం ఒక్కటేనని, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఏదైనా సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పాటు భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర, కావేరి ఐదు నదులను అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ ఉత్సవ్‌కు దళపతి విజయ్ రావడం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, శారీరక పరిమితులు ప్రతిభకు అడ్డంకి కావని కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా నిరూపించారని ప్రశంసించారు

. ఉత్సవాల్లో నిర్వహించిన కళా ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్‌తో పాటు ఆధ్యాత్మికత కూడా సమాజానికి అవసరమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ వల్లరామయ్య, కార్పొరేషన్ చైర్మన్లు పట్టాభి, తేజస్వి, టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

మొత్తం 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆత్మకూరు రహదారిని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఎన్.హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులు సాకారం కావడం ఎంతో సంతోషకరం. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చే లక్ష్యంతో మొత్తం రూ. 8.91 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టాం. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పనుల్లో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ. 6.31 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారిని విస్తరించాం. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల ద్వారా రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టనున్నాం. ఆత్మకూరు పట్టణ ప్రజలు నిత్యం జాతీయ రహదారి ఎన్‌హెచ్-67కు చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడేవారు. ఇరుకైన రహదారి, గుంతల కారణంగా స్థానికులు, విద్యార్థులు, రైతులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టడంతో జాతీయ రహదారిని తలపించేలా నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ రహదారిని అభివృద్ధి చేశాం. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉంది. భక్తుల విశ్వాసానికి, ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకగా నిలిచిన ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నాం.

**పల్లె పండుగతో గ్రామీణ రహదారుల అభివృద్ధి:**

రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ 1.0, 2.0 కార్యక్రమాల కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశాం. ఆ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశాం. వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు సులభతరం చేసేందుకు 161 డొంక రోడ్ల నిర్మాణానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, రైతులు, విద్యార్థులు, స్థానిక ప్రజల ప్రయాణ ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం:

సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరగా ఈ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు, అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ ని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అదేవిధంగా, తాగునీటి సమస్యను ప్రస్తావించగా ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో జల్ జీవన్ మిషన్-అమరజీవి జలధార కింద ఇప్పటికే రూ.72 కోట్లతో 391 సింగిల్ విలేజ్ స్కీమ్స్‌ను ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు.

## డ్వాక్రా మహిళా పారిశ్రామికవేత్తలకు ‘స్త్రీనిధి’ భారీ ఊతం

డిజిటల్, బయోమెట్రిక్ ప్రక్రియతో పాటు 2024-25 నుంచి 8 అక్టోబర్ 2026 వరకు సుమారు 17.96 లక్షల మంది మహిళలకు రూ.14,467.12 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో రూ.4,443.13 కోట్లు వసూలు కాగా గ్రామ సంస్థల కోసం రూ.6 కోట్ల విలువైన 30,000 బయోమెట్రిక్ పరికరాల పంపిణీ చేశామన్నారు. 98% తో ఆదర్శవంతమైన రికవరీ రేటు కూడా నమోదైందని మంత్రి స్పష్టం చేశారు. ఎస్ హెచ్ జి రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.17 లక్షలకు, గ్రామ సంస్థల పరిమితిని రూ.1.50 కోట్లకు పెంచామన్నారు. పిల్లల చదువులు, వివాహాలకు 4% వడ్డీ రాయితీతో విద్యా, వివాహ రుణాలు మంజూరు చేయడంతో పాటు పీఎంఎఫ్ఎంఇ పథకం కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబ్సిడీ రుణాలు, గిరిజన ప్రాంతాల మహిళలకు ప్రత్యేక స్వల్పకాలిక రుణాలు అందిస్తామన్నారు. 2026-27 సంవత్సరపు ఆర్థిక లక్ష్యంలో ఏకంగా రూ.3,000 కోట్లను కేవలం మహిళా పారిశ్రామికవేత్తల రుణాల కోసమే కేటాయించినట్టు మంత్రి పేర్కొన్నారు. రుణగ్రహీత మరణిస్తే కుటుంబానికి ఆసరాగా లోన్ ప్రొటెక్షన్, ప్రమాదవశాత్తు మరణ సహాయ పథకం వర్తిస్తుందన్నారు. మహిళా సాధికారత, పారిశ్రామికాభివృద్ధి, డిజిటల్ ఆర్థిక భాగస్వామ్యానికి ‘స్త్రీనిధి’ని ఒక ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## ఆ భూములను జీవో-134 పరిధిలోకి తేవాలి

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల భూములే లక్ష్యంగా, వారి భూముల వ్యవహారాలపై విచారణ జరిపేందుకు సెప్టెంబర్ 24న జీవో 134ను సీఎస్ జారీ చేశారని చెప్పారు. సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేన చైర్మన్‌గా ఉన్న కమిటీకి ఈ బాధ్యతలు అప్పగించారని, అయితే, విచారణ పరిధిలోకి తీసుకున్న భూముల ఎంపికలో కక్షసాధింపు చర్యలు ఉన్నాయని విమర్శించారు. విచారణ ప్రక్రియపై సందేహాలు తలెత్తకుండా స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దేవసేన కమిటీ అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వారి కుటుంబసభ్యులకు సంబంధించిన భూములను ఒకే ప్రమాణాలతో పరిశీలించాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌రెడ్డి, గీతారెడ్డి, నైమిషారెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి, బొడ్డు వినోద్‌కుమార్, బీర్ల అయిలయ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలకు సంబంధించిన భూములపైనా దేవసేన కమిటీ విచారణ జరుపాలి. అందరికీ ఒకే విధమైన ప్రమాణాలను పాటించాలి.

-ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రతీకార పాలనకు ఇదే నిదర్శనం

రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట ప్రతీకార పాలన కొనసాగుతున్నదని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. ఆర్టికల్ 14కు విరుద్ధంగా జీవో నంబర్ 134 కింద ఏర్పాటుచేసిన దేవసేన కమిటీ కేవలం బీఆర్ఎస్ నాయకులు, వారి కుటుంబసభ్యులకు చెందిన భూములపైనే ప్రధానంగా దృష్టి సారించడం వివక్షాపూరిత చర్య అని మండిపడ్డారు. ఆ కమిటీకి ప్రధానంగా బీఆర్ఎస్ నాయకుల భూముల వివరాలనే అందించారని తెలిపారు. జీవోలో బీఆర్ఎస్ నాయకుల భూములనే విచారించాలని లేనప్పటికీ ఆ పార్టీ నేతల భూములపైనే కమిటీ దృష్టి సారించడం వెనుక రాజకీయ ఉద్దేశం ఉన్నదని విమర్శించారు.

అండ్ అసోసియేట్స్ పేరుతో జాబితా

జీవో 134 పరిధిలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకుల భూములను చేర్చారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సంబంధం లేని వ్యక్తులను సైతం ‘అండ్ అసోసియేట్స్’ పేరుతో జాబితాలో చేర్చారని ఆరోపించారు. ఈ జాబితాలో పేర్లు ఉన్నంత మాత్రాన ఆయా భూముల్లో అక్రమాలు జరిగినట్టు నిర్ధారణ కాదని, ప్రతి వ్యవహారాన్ని చట్టప్రకారం, ఆధారాల ఆధారంగా పరిశీలించాలని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, ఓటుకు నోటు కేసులో ఫిర్యాదుదారు ఎల్విన్ స్టీఫెన్‌సన్ పేరుతో సికింద్రాబాద్‌లో ఉన్న భూములపైనా విచారణ జరుపాలని నిర్ణయించడం వెనుక రాజకీయ కక్షసాధింపు చర్యలు ఉన్నాయని ఆరోపించారు. గతంలో స్టీఫెన్‌సన్‌కు రూ.50లక్షలు లంచం ఇస్తూ రేవంత్‌రెడ్డి పట్టుబడ్డారని, ఆ వ్యవహారంలో అప్పటి ఏపీ సీఎం చంద్రబాబు గొంతు వినిపించిందని గుర్తుచేశారు. ఈ కేసును తిరిగి మొదటి నుంచి విచారించాలని సుప్రీంకోర్టు కూడా ఆదేశించిందని తెలిపారు. స్టీఫెన్‌సన్‌కు ప్రాణహాని ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు.

వీరి భూములనూ పరిశీలించండి

సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యుల భూములతోపాటు కాంగ్రెస్ నాయకులకు సంబంధించిన భూముల వివరాలనూ దేవసేన కమిటీ పరిశీలించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## మడ అడవుల సంరక్షణతోనే మానవ మనుగడకు భరోసా

అమరావతి, మడ అడవుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణకే కాకుండా, మానవ మనుగడకు కూడా అత్యంత కీలకమని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నాగబాబు పేర్కొన్నారు. ఒకప్పుడు పొయ్యిలో కట్టెల కోసం మడ అడవులను విచ్చలవిడిగా నరికివేసి, సహజంగా ఏర్పడిన విలువైన వృక్ష సంపదను నాశనం చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ప్రసాదించిన సంపదను కాపాడుకోవాల్సింది పోయి, దానిని ధ్వంసం చేయడం ద్వారా మన వినాశనాన్ని మనమే కొని తెచ్చుకున్నామన్నారు. మడ అడవులను సంరక్షిస్తే అవి భవిష్యత్తులో మనకు గొప్ప జీవనాధారంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. మంగళవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని సంఘమేశ్వరంలో మడ అడవుల పునరుద్ధరణ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. 100 హెక్టార్ల విస్తీర్ణంలో మూడు లక్షల మడ మొక్కలను నాటే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమంలో నాగబాబు స్వయంగా మొక్కలు నాటి, మడ అడవుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో చెట్లను నరికివేయాలంటే అనేక ఆంక్షలు ఉంటాయి. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలోనూ వృక్ష సంపద పరిరక్షణకు చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో కొన్ని లోపాలు ఉన్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు త్వరలోనే వాల్టా చట్టాన్ని మరింత క్రియాశీలంగా అమలు చేస్తాం.

మొక్క విలువ వెలకట్టలేనిది:

ఒక్కో మొక్క పర్యావరణానికి అందించే ప్రయోజనాలు వెలకట్టలేనివి. అయినప్పటికీ మన చుట్టూ ఉన్న చెట్లను, విలువైన మడ అడవులను నరికివేస్తూ ప్రకృతి సంపదను నాశనం చేస్తున్నా పట్టించుకోకపోవడం ఆందోళనకరం. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి, వృక్ష సంపదను కాపాడేందుకు ముందుకు రావాలి. మనం చెట్లను కాపాడితే అవే మనల్ని కాపాడతాయి. ప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత.

**భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత:**

ఇల్లు నచ్చకపోతే మరో ఇంటికి మారవచ్చు. ఊరు నచ్చకపోతే మరో ఊరికి వెళ్లవచ్చు. దేశం నచ్చకపోతే మరో దేశానికి వెళ్లిపోవచ్చు. అనుకూలంగా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకోవడం ఒక్కటే మార్గం.

## పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు గుడ్ న్యూస్

ఉత్తర్వులు జారీ చేసినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ నిధుల్లో.. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.101.44 కోట్లు విడుదల చేయగా.. కేంద్ర ప్రభుత్వం రూ.102.96 కోట్లు విడుదల చేసిందన్నారు. మొత్తంగా రూ. 204.40 కోట్లు విడుదల అయినట్లు మంత్రి లక్ష్మణ్ వెల్లడించారు. ఈ స్కాలర్‌షిప్ నిధులు ఎస్సీ విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసాగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులకు దశలవారీగా స్కాలర్‌షిప్‌లను మంజూరు చేస్తామని.. ఆర్థిక కారణాల వల్ల ఏ విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. స్కాలర్‌షిప్‌ల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి విదేశీయురాలు ఫిదా..

## బతుకమ్మ ఆడి పరవశించిన ఫారినర్లు



మాదాపూర్ మాదాపూర్ శిల్పారామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. శిల్పారామం మహిళా సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాయంత్రం వేళ సందర్శకులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కథక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు కళాభిమానులను, పర్యాటకులను ఎంతగానో అలరించాయి. తెలంగాణ సంస్కృతికి విదేశీయురాలు సైతం ఫిదా అయ్యారు. శిల్పారామంలో బతుకమ్మ ఆడిన ఫారినర్లు పరవశించిపోయారు.

కథక్ నృత్యంతో మైమరిపించిన కళాకారులు..

శ్రీమతి అర్చన మిశ్ర శిష్య బృందం సమర్పించిన కథక్ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ బృందం గణేష్ వందనం, గురువందనం, జగత్ జనని, దుర్గాస్తుతి, కాళీ ద్రుపద్, చతురంగ వంటి పలు ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంశాలను అత్యద్భుతంగా ప్రదర్శించింది. కళాకారులు మోనిశిత, వంశీ కృష్ణ, అనూష, రితిక, ఇషని, ఆకాంక్ష, పాయల్, నిత్యా, దృశ్య, వీరాజైన్ తమ అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

నయన మనోహరంగా కూచిపూడి ప్రదర్శన..

అలాగే శ్రీమతి ప్రవల్లిక శిష్య బృందం సమర్పించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. కళాకారులు నక్షత్ర, సహస్ర, హంసిని, యుక్త, ఆరాధ్య, అవర్ణిక, ధరణి, చిన్మయిలు పూర్వరంగం, అంబే జగదాంబ, సూర్యాష్టకం, అమ్మ నీరాజనం, మామవతు శ్రీ సరస్వతి, తరంగం, జతిస్వరం తదితర అంశాలను ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించి మెప్పించారు. దసరా శరన్నవరాత్రులు, బతుకమ్మ వేడుకల నేపథ్యంలో శిల్పారామం సాంస్కృతిక శోభతో విలసిల్లింది.

# అలర్ట్.. ఎయిర్ ఇండియా విమానాలు రద్దు..




: సౌదీ అరేబియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. రియాద్, దమ్మామ్, జెడ్డా నగరాలకు రాకపోకలు సాగించే విమాన సర్వీసులను అక్టోబర్ 17 వరకు నిలిపివేసింది. భద్రతాపరమైన ఆందోళనల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది.

సౌదీ అరేబియాలోని విమానాశ్రయాలపై హౌతీ తిరుగుబాటుదారుల దాడుల నేపథ్యంలో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితులను ఎయిరిండియా నిరంతరం పర్యవేక్షిస్తుందని సంస్థ తెలిపింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సర్వీసుల పునరుద్ధరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపింది.

విమానాల రద్దుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు పూర్తి టికెట్ మొత్తాన్ని తిరిగి చెల్లించనున్నట్లు ప్రకటించింది. ప్రయాణానికి సిద్ధమయ్యే వారు తమ విమానాల తాజా వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించింది.

కథక్ నృత్యంతో మైమరిపించిన కళాకారులు..

శ్రీమతి అర్చన మిశ్ర శిష్య బృందం సమర్పించిన కథక్ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ బృందం గణేష్ వందనం, గురువందనం, జగత్ జనని, దుర్గాస్తుతి, కాళీ ద్రుపద్, చతురంగ వంటి పలు ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంశాలను అత్యద్భుతంగా ప్రదర్శించింది. కళాకారులు మోనిశిత, వంశీ కృష్ణ, అనూష, రితిక, ఇషని, ఆకాంక్ష, పాయల్, నిత్యా, దృశ్య, వీరాజైన్ తమ అభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

నయన మనోహరంగా కూచిపూడి ప్రదర్శన..

అలాగే శ్రీమతి ప్రవల్లిక శిష్య బృందం సమర్పించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. కళాకారులు నక్షత్ర, సహస్ర, హంసిని, యుక్త, ఆరాధ్య, అవర్ణిక, ధరణి, చిన్మయిలు పూర్వరంగం, అంబే జగదాంబ, సూర్యాష్టకం
, అమ్మ నీరాజనం, మామవతు శ్రీ సరస్వతి, తరంగం, జతిస్వరం తదితర అంశాలను ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించి మెప్పించారు. దసరా శరన్నవరాత్రు లు, బతుకమ్మ వేడుకల నేపథ్యంలో శిల్పారామం సాంస్కృతిక శోభతో విలసిల్లింది.

## 2029లో ఓటమికి సిద్ధంగా ఉండండి..



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు చేశారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ పరాజయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారీ ఈవీఎంలు, ఓటు చోరీ అంటూ ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు.గుజరాత్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలను ప్రస్తావించిన అమిత్ షా.. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లతో పోలింగ్ జరిగినా కాంగ్రెస్ విజయం సాధించలేకపోయిందని పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాలపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ వరుసగా ఎన్నికల్లో ఎదురుదెబ్బలు తింటోందని అమిత్ షా విమర్శించారు. పార్టీ ఓటములకు కారణాలను విశ్లేషించుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను కూడా ఆయన తప్పుబట్టారు.

## పట్టాలు తప్పిన ప్యాసింజర్ రైలు.. ఆరుగురు దుర్మరణం



ప్యాసింజర్ రైలు (ఖుంంవఅస్త్రవతీపట్టాలు తప్పడంతో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మరో 30 మంది గాయపడ్డారు. పాకిస్థాన్ లోని పంజాబ్ ప్రావిన్స్ (ూబయిఖఎ్రాతీశీజఱఅఎవ) లో ఇవాళ (మంగళవారం) ఉదయం ఈ ఘోర ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం కరాచీ నుంచి పెషావర్ వెళ్తున్న రెహమాన్ బాబా ఎక్స్‌ప్రెస్.. ముల్తాన్‌లోని షేర్ షా బ్రిడ్జి సమీపంలో పట్టాలు తప్పింది.రైలులోని 14 కోచ్‌లు పట్టాలు తప్పాయని అధికారులు తెలిపారు. ఘటనలో మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారని చెప్పారు. గాయపడిన వారు వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయని చెప్పారు. రైళ్ల రాకపోకలు పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

## ప్రధాని మోదీకి జ్ఞానేశ్‌కుమార్ ఎందుకంత ముఖ్యమో..? : అభిజీత్ దీప్కే

దేశంలో నియంతృత్వ ధోరణి నడుస్తున్నదని 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మండిపడ్డారు. పాలకులు నిబంధనలను విస్మరిస్తున్నారని విమర్శించారు. తప్పు చేయకుండా వాళ్లు దేనికి భయపడుతున్నారని ప్రశ్నించారు. తమ పార్టీ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారని, వాళ్లను వేర్వేరు చోట్ల నిర్బంధించారని చెప్పారు.తాను ఇప్పుడే జబ్రీ లీగల్ హెడ్ రత్నాసింగ్‌తో మాట్లాడానని చెప్పారు. ఢిల్లీలో అరెస్ట్ చేసిన తర్వాత తమ పార్టీ ముఖ్యులు అశుతోష్, అజింక్య, సౌరవ్‌లను వేర్వేరుగా ఉంచారని ఆమె తనకు చెప్పినట్లు తెలిపారు. వారితోపాటు ఉన్న 11 మంది వాలంటీర్లను వేరే ప్రాంతానికి తరలించారని అన్నారు. చెప్పారు. తమ పార్టీకి చెందిన ఇతర వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకుంటామని పోలీసులు బెదిరించారని అన్నారు.

## డొనాల్డ్ ట్రంప్‌పై పెట్టుబడితో మస్క్‌కు లక్షల కోట్ల లాభం.. బెర్నీ శాండర్స్ ఎద్దేవా..!



భారత్‌లో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవల కు అనుమతుల జాప్యంపై ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ చేస్తున్న విమర్శలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పుడు ఆయనపై అమెరికా సెనెటర్ బెర్నీ సాండర్స్ ఎదురుదాడి చేశారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో మస్క్ 290 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారని వెల్లడించారు.ఆ ఖర్చుకు ఫలితం లభించిందని, ఆ తర్వాత మస్క్ సంపద 696 బిలియన్ డాలర్లు (రూ.66 లక్షల కోట్లు) పెరిగి ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా మారారని సాండర్స్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మస్క్ అక్కడితో ఆగలేదని, అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల పట్టు కొనసాగించేందుకు 366 మిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారని చెప్పారు. 'మస్క్‌ను ఆపండి కుబేరుల రాజ్యానికి ముగింపు పలకండి' అంటూ సాండర్స్ నినదించారు.కాగా, భారత్‌లో తన స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించకుండా కొందరు ఒలిగార్క్‌లు అడ్డుకుంటున్నారని, తద్వారా వారు భారత్‌లో తమ గుత్తాధిపత్యాన్ని కాపాడుకోవాలని చూస్తున్నారని మస్క్ ఇటీవల ఆరోపించారు. బీజేపీ ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల్లో ముమ్మరం చేయడానికి అవసరమైన నిధులను రిలయన్స్‌తో సంబంధం ఉన్న కంపెనీ సమకూర్చిందంటూ మీడియా కథనాలను షేర్ చేశారు. ఇప్పుడు మస్క్‌ను ఉద్దేశించి సాండర్స్ అలాంటి విమర్శలే చేశారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న తమిళనాడు సీఎం విజయ్



అమరావతి, అక్టోబర్ 13: ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మను తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ దర్శించుకున్నారు. ఈరోజు(మంగళవారం) దుర్గమ్మ సన్నిధికి చేరుకున్న విజయ్‌కు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అన్నపూర్ణా దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను తమిళనాడు సీఎం దర్శించుకున్నారు. అనంతరం విజయ్‌కు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. దుర్గమ్మ ప్రసాదంతోపాటు అమ్మవారి చిత్రపటాన్ని సీఎం విజయ్‌కు ఆలయ అధికారులు అందజేశారు.

కాసేపటి క్రితమే చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విజయ్‌కు ఏపీ ప్రభుత్వం తరఫున మంత్రి నారాయణ స్వాగతం పలికారు. సీఎం విజయ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావడంతో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సందడి నెలకొంది. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని తమిళనాడు ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. సీఎం విజయ్ వెంట మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

## వాదిస్తే నిజాలు అబద్ధాలు కావు..

### లద్దాఖ్‌పై చైనాకు భారత్ కౌంటర్



భారత్‌లో లద్దాఖ్ అంతర్భాగమని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగం కాదంటూ చైనా వ్యక్తం చేసిన అభ్యంతరంపై గట్టి కౌంటర్ ఇచ్చింది. చైనా అడ్డగోలుగా వాదించినంతమాత్రాన నిజాలు అబద్ధాలు కాలేవని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తేల్చి చెప్పారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. "కేంద్రపాలిత ప్రాంతం లద్దాఖ్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమే. దానిని ఎవరూ భారత్ నుంచి విడదీయలేరు. గతంలో అది మన దేశంలో అంతర్భాగంగా ఉంది. ఇప్పుడూ ఉంది. భవిష్యత్తులోనూ ఉంటుంది. ఎవరూ ఈ వాస్తవాన్ని కాదనలేరు. భారత్‌లో లద్దాఖ్ అంతర్భాగం కాదంటూ చైనా అడ్డగోలుగా వాదించినంతమాత్రాన నిజాలు అబద్ధాలైపోవు" అని జైస్వాల్ తెలిపారు.కాగా.. లద్దాఖ్ ప్రాంతంలో 28 భౌగోళిక ప్రదేశాలను గుర్తిస్తూ కేంద్ర హోం శాఖ ఈనెల 2న కొత్తగా భారత మ్యాప్‌ను విడుదల చేసింది. ఆ మ్యాప్‌పై చైనా అభ్యంతరం తెలిపింది. లద్దాఖ్‌ను భారత్‌లో అంతర్భాగంగా తాము ఎప్పుడూ గుర్తించలేదని, ఆ ప్రాంతంలో భౌగోళిక ప్రదేశాలను గుర్తించడం చట్టవిరుద్ధం అని చైనా పేర్కొంది.

ఈ మేరకు ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రాంతంలో తమకూ భాగం ఉందని చైనా వాదించింది. కాగా.. లద్దాఖ్‌లో కేంద్ర హోం శాఖ గుర్తించిన ప్రదేశాల్లో 10 పర్వత శిఖరాలు, రెండు పాస్‌లు, మూడు పర్వతాలు, ఏడు ల్యాండ్ ఏరియాలు, రెండు గ్లేసియర్లు, రెండు వాటర్ బాడీలు, ఒక లోయ, ఒక నది ఉన్నాయి.

# కూకట్‌పల్లి మైనారిటీ కాంగ్రెస్ వైస్-ఛైర్మన్‌గా మహమ్మద్ నయీమ్ నియామకం: మున్నా అభినందనలు

అభ్యుదయం -:కూకట్‌పల్లి( అక్టోబర్ 13) :: కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ విభాగం వైస్-ఛైర్మన్‌గా మూసాపేట జనతా నగర్ నివాసి, దివంగత మహమ్మద్ సలీం కుమారుడైన మహమ్మద్ నయీమ్ నియమితుల య్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్ శ్రీ ఇర్ఫాన్ ఆమోదంతో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మైనారిటీ ఛైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సూత్రాలు, రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాలని ఆదేశిం చారు.సీనియర్ నేత బండి రమేష్ మార్గదర్శకత్వంలో సమన్వయంతో ముందుకు సాగుతూ, కూకట్‌పల్లి నియోజక వర్గంలో మైనారిటీ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నయీమ్‌కు సూచించారు. ఈ సందర్భంగా వీఐపీ మానవ హక్కుల సంఘం వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ మానవ హక్కుల కార్యకర్త, న్యాయ నిపుణుడు మున్నా నయీమ్‌ను కలిసి ఘనంగా అభినందించారు. మైనారిటీల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, యువత భాగస్వామ్యం పెంపొందించడం కోసం నయీమ్ చిత్తశుద్ధితో పనిచేస్తారని మున్నా ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ సమీ, యూత్ కాంగ్రెస్ నాయకుడు అవినాష్, మూసాపేట





డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా, నేతలు మహమ్మద్ గౌస్, మహమ్మద్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

అభ్యుదయం - జగద్గిరిగుట్ట (అక్టోబర్ 13): జగద్గిరినగర్ లో తాగునీటి కోసం నూతనంగా చేపట్టిన పైపులైన్ పనులకు మంగళవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వర్షపాతం తక్కువగా



ఉండటం వలన రానున్న కాలంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, తోక యాదగిరి, మనోజ్, మాయ కోటి ప్రభాకర్, బ్రహ్మయ్య, బి . ప్రభాకర్, కుమారస్వామి, సంతోష్, సత్తిరెడ్డి, విజయ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని నిర్మాణాలు

## అదుపుచెయ్యలేని అధికారులు

అభ్యుదయం.మియాపూర్.అక్టోబర్ 13. సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎటు చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి ఒకపక్క అధికారులు కూల్చివేతలు చేపడుతున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అనుమతులు లేని నిర్మాణాలను అధికారులు సీజింగ్ చేస్తున్నప్పటికీ బయట సీజింగ్ చేసిన బ్యానర్ ఉండగానే లోపల జరగాల్సిన పనులన్నీ జరిగిపోతున్నాయి. పని పూర్తయ్యి కలర్లు వేసాక అధికారులు పెట్టిన బ్యానర్ ని సైతం నిర్మాణదారులు తీసి చెత్త కుప్పలో పడేస్తున్నారు. రోజులకొద్దీ సమయం వెచ్చించి అధికార యంత్రాంగం మొత్తం భవనాన్ని అనుమతి లేనంతవరకు కూల్చివేతలు చేపట్టి తిరిగి మరలా అటువైపు చూడడం లేదు ఇదే అదునుగా ఒక్కసారి కూల్చివేశారు మరలా ఇటువైపు రారు అనే దీమాతో కూల్చివేసిన స్లాబులను బిల్డర్లు తిరిగి విధిగా స్లాబులను నిర్మిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలను పరిశీలించి పూర్తిస్థాయిలో కఠినమైన చర్యలు తీసుకోకపోతే అక్రమ నిర్మాణాలను నిర్మించే బిల్డర్ ల ఆగడాలకు అడ్డుకట్ట ఉండదని. జరుగుతున్న ఈ తతంగాన్ని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ పూర్తిస్థాయి విచారణ చేపట్టి తగిన చర్యలు మరింత కఠినంగా తీసుకుంటే తప్ప ఈ అక్రమ



మియాపూర్, మాధవ్ నగర్ కాలనీలో అనుమతికి మించి నిర్మిస్తున్న భారీ నిర్మాణం

నిర్మాణాలకు అడ్డు అదుపు ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

**44 వారాల కఠిన శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలు**

**నిజాయితీ, క్రమశిక్షణతో ప్రజలకు సేవలందించాలి**

**తెలంగాణ డీజీపీ సీ.వీ. ఆనంద్**

సంగారెడ్డి, అక్టోబర్ 13 : తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో 112 మంది డీఎస్పీ ఆఫీసర్ ట్రైనీల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ డీజీపీ సీ.వీ. ఆనంద్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీజీపీఎస్సీ ద్వారా నియామకమైన తొలి డీఎస్పీ బ్యాచ్‌గా ఈ బృందం ప్రత్యేక గుర్తింపు పొందింది. మొత్తం 44 వారాల కఠిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 112 మంది అధికారులు జిల్లాల్లో క్షేత్రస్థాయి శిక్షణకు సిద్ధమయ్యారు.
ఈ సందర్భంగా డీజీపీ సీ.వీ. ఆనంద్ మాట్లాడుతూ పోలీస్ యూనిఫాం ధరించడం గొప్ప గౌరవంతో పాటు అత్యంత బాధ్యతతో కూడుకున్న విషయమన్నారు. తెలంగాణ జనాభాలో కేవలం 0.3 శాతం మందికి మాత్రమే పోలీస్ యూనిఫాం ధరించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించాలని సూచించారు. నాయకత్వ లక్షణాలు, నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవ వంటి విలువలను వృత్తి జీవితంలో మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీస్ అధికారులకు నూతన సవాళ్లు ఎదురవుతు న్నాయని డీజీపీ తెలిపారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు, ఆహార కల్తీ, వ్యవస్థీకృత నేర ముఠాల కార్యకలాపాలను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంతో పాటు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ తరహా నేరాలను అరికట్టేందుకు తెలంగాణ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యలను వివరించారు.
పోలీస్ అధికారులకు శారీరక దృఢత్వం ఎంతో ముఖ్యమని, విధి నిర్వహణలో ఎంత ఒత్తిడి





ఉన్నప్పటికీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని డీజీపీ సూచించారు. ప్రస్తుతం యూనిఫాం బెల్టును ఏ రంధ్రానికి పెట్టుకుంటున్నారో, పదవీ విరమణ చేసే రోజు కూడా అదే రంధ్రానికి పెట్టుకునేంత శారీరక దృఢత్వాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పని వ్యాయామం అలవర్చుకోవాలని సూచించారు.
శిక్షణ సమయంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు డీజీపీ ట్రోఫీలు అందజేసి అభినందించారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా విధులు నిర్వహించాలని, చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ రవీందర్ నాయక్‌కు ఘన సన్మానం

**- పేదలకు నిస్వార్థ సేవలందించే వైద్యులను గుర్తించాలి**
**-తెలంగాణ శ్రీనివాస్ నాయక్**



వరంగల్, అక్టోబర్ 13
మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పదోన్నతిపై వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి బదిలీపై వచ్చిన డాక్టర్ మాలోతు రవీందర్ నాయక్ (చౌకిదర్)ను సామాజిక ఉద్యమ నాయకుడు, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఘనంగా సన్మానించారు. మంగళవారం డాక్టర్ రవీందర్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రజలకు నిస్వార్థంగా సేవలందించే వైద్యులు ప్రత్యక్ష దైవాలతో సమానమని కొనియాడారు. డాక్టర్ రవీందర్ నాయక్ నిరాడంబరమైన వ్యక్తిత్వం, సేవాభావం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అంకితభావంతో పనిచేసే వైద్యులను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక మంది వైద్యులు నిస్వార్థంగా సేవలందిస్తున్నప్పటికీ వారి సేవలకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్న వైద్యులను గుర్తించి పద్మ పురస్కారాల వంటి ప్రతిష్ఠాత్మక అవార్డులతో సత్కరించాలని కోరారు. పురస్కారాల ఎంపికలో పైరవీలకు ప్రాధాన్యం లభిస్తోందని ఆరోపిస్తూ, అర్హులైన సేవాతత్పరులకు న్యాయం జరగాలని అభిప్రాయపడ్డారు.డాక్టర్ రవీందర్ నాయక్ పదోన్నతిపై ఎంజీఎం ఆసుపత్రికి రావడం సంతోషకరమని, ఆయన మరింత మంది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ధారావత్ రఘునాయక్, ఈదునూరి మహేందర్, గార్డ్ శ్రీను, చంధ్య నాయక్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బిట్లా నీలిమ

- వర్గీకరణ రద్దు చేసే వరకు ఉద్యమాలు కొనసాగిస్తాం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం ఉధృతం చేస్తాం
- మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి



మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 13
మాల మహానాడు ఆఫ్ ఇండియా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బిట్లా నీలిమను నియమించినట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి ప్రకటించారు. హకీంపేటలోని సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బిల్లం నరహరి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిట్లా నీలిమ నియామకాన్ని ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డాక్టర్ పసుల రాంమూర్తి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రద్దు చేసే వరకు మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వర్గీకరణ విషయంలో మాల సామాజికవర్గానికి అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వ్యవహారశైలిపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై బీజేపీ ప్రభావం ఉందని ఆరోపించారు. రాజ్యాంగ విలువలను ప్రభుత్వాలు తక్కువ చేసి చూస్తున్నాయని విమర్శించారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ వైఖరిపైనా రాంమూర్తి తీవ్ర విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని విశ్వవిద్యాలయంలో సభ నిర్వహించి రోస్టర్ విధానాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు విభేదాలు సృష్టిస్తూ మరోవైపు కలిసి రావాలని పిలుపునివ్వడం సరికాదన్నారు. మంద కృష్ణ మాదిగ వ్యాఖ్యలను విశ్వసించవద్దని కోరారు.రాబోయే ఎన్నికల్లో మాల సామాజికవర్గ ఓట్లను చీల్చేందుకు మంద కృష్ణ మాదిగ బీజేపీ, తెలుగుదేశం పార్టీలతో రాజకీయ ఒప్పందం కుదుర్చుకున్నారని రాంమూర్తి ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తమ సంఘం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని పేర్కొన్నారు.నూతనంగా నియమితులైన బిట్లా నీలిమ జిల్లా మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తూ మహిళలను సంఘటితం చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బిల్లం నరహరి, నూతన మహిళా అధ్యక్షురాలు బిట్లా నీలిమ, బిట్లా వెంకటనరసయ్య, ఏలేటి స్వప్న, వజ్జల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయాలు

**--ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి**



గ

జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర కృషి చేస్తున్నారు. 2026 వర్షాకాల శాసనసభ సమావేశాల్లో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించి చర్యలు చేపట్టింది.

ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సింగరేణి ప్రాంత శాసనసభ్యులతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, కార్మికుల ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, ఆర్థిక ప్రయోజనాలు , ఇతర సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కేటీకే-1, 8 ఇంక్లైన్ గేట్ మీటింగ్‌లలో కార్మికులకు ఇచ్చిన హామీకి కట్టుబడి, సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో చర్చించి నిర్ణయాలు రూపుదిద్దుకునేలా శ్రమించారు.

ఈ సమావేశంలో సింగరేణి కార్మికుల ప్రయోజనార్థం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు ప్రకటించింది. సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటా కింద రూ.1,754 కోట్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ఒక్కో కార్మికుడికి సగటున సుమారు రూ.1.54 లక్షలు అందనున్నాయి. అలాగే దసరా పండుగ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 ప్రత్యేక ఆర్థిక ప్రయోజనం ప్రకటించారు.

కార్మికుల కుటుంబాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు చర్యలను వేగవంతం చేయడంతో పాటు, అధికారులతో పాటు కార్మికులకు కూడా పెర్క్స్పై పన్ను మినహాయింపు సౌకర్యాన్ని వర్తింపజేయడానికి నిర్ణయించారు. ఏళ్ల తరబడి పీడిస్తున్న మారుపేర్ల సమస్య పరిష్కారానికి, వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికులకు 'వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా తిరిగి అవకాశమిచ్చేందుకు చర్యలు వేగవంతం చేశారు.

మరోవైపు, పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేసి 15 రోజుల్లో నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైద్య రంగంలో మార్పులు తీసుకొస్తూ, మెడికల్ ఇన్‌వాలిడేషన్ పరీక్షలను ఏరియా ఆసుపత్రులోనే నిర్వహించేలా చర్యలు చేపట్టడమే కాకుండా, వాటిని సూపర్ స్పెషాలిటీ స్థాయికి అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కార్మికుల శ్రమయే రాష్ట్ర ప్రగతికి మూలమని, వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

## హోమీ బాబా సైన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ జీవశాస్త్ర ఒలింపియాడ్ శిక్షణకు జిల్లా అధ్యాపకుడు సతీష్ ఎంపిక



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం ఎడ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ జీవశాస్త్ర అధ్యాపకుడు సనుగోజు సతీష్ అరుదైన అవకాశం దక్కించుకున్నారు. ముంబైలోని ప్రముఖ 'హోమీ బాబా సైన్స్ ఎడ్యుకేషన్ సెంటర్'లో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన ప్రతిష్టాత్మక "జీవశాస్త్ర ఒలింపియాడ్ అధ్యాపకుల శిక్షణ"కు ఆయన ఎంపికయ్యారు.

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన అధ్యాపకులకు ఈ శిక్షణలో ఆధునిక జీవశాస్త్ర పరిశోధనలు, సరికొత్త ప్రయోగ పద్ధతులపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు.

విద్యార్థుల పురోగతికి వినియోగిస్తా: సతీష్

ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి శిక్షణలో పొందిన నూతన విజ్ఞానాన్ని, ఆధునిక బోధనా పద్ధతులను పాఠశాల విద్యార్థులకు అందించి, వారిలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సతీష్ ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు, టీబీఎస్ఎఫ్ ప్రతినిధులు, గ్రామ సర్పంచి, పాఠశాల సహచర అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎల్‌నినో దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

**-- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి కొరత తలెత్తకుండా ముందస్తుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షపాతం తగ్గడంతో భూగర్భ జలాలు, చెరువులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో సాగయ్యే కంది, పెసలు, మినుములు, శనగ, వేరుశనగ, సోయాబీన్, జొన్న, సజ్జ వంటి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. గ్రామ, మండలాల వారీగా విత్తనాల డిమాండ్‌ను సేకరించి, సబ్సిడీ వివరాలతో రెండు రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు. మార్క్‌ఫెడ్ మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ద్వారా క్షేత్రస్థాయి ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు గోదావరిఖనిలో 'సింగరేణి కార్మిక గర్జన'



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 :తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో నేడు గోదావరిఖనిలో నిర్వహించనున్న "సింగరేణి కార్మిక గర్జన" బహిరంగ సభకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సభను దిగ్విజయం చేయాలని కోరుతూ భూపాలపల్లి ఏరియా కేటీకే-1 ఇంక్లైన్ బొగ్గు గని ముఖద్వారం వద్ద టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి బడితల సమ్మయ్య మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సంస్థ భవిష్యత్తు మరియు కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక గర్జన సభను విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్క టీబీజీకేఎస్ కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు.

గత మూడేళ్లుగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, జరుగుతున్న నష్టాలను ఈ వేదిక ద్వారా వివరించి, పరిష్కార దిశగా అడుగులు వేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. కార్మిక లోకమంతా ఏకతాటిపైకి వచ్చి, పెద్ద ఎత్తున తరలివచ్చి 'సింగరేణి కార్మిక గర్జన'ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సభ విజయవంతం కోసం ఏరియాలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీకే-1 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ అన్నాడి మల్లారెడ్డి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ గాండ్ల మొగిలి, బ్రాంచ్ నాయకులు గోల్కొండ రాజు, మంగీలాల్, బిరుదు శ్రీనివాస్, కరుణాకర్ తదితర ముఖ్య కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా పై అవగాహన సదస్సు

**--గొల్ల బుద్ధారం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు బీమా**



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : భూపాలపల్లి రూరల్ మండలం గొల్ల బుద్ధారం గ్రామంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో డి సి డి పి కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణంలో దానికి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపిపివి మేనేజర్ ప్రమోద్, భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎం ఓ నరేష్, సర్పంచ్ లు సుంకరి కిరణ్, లంబాడి తండ సర్పంచ్ జైపాల్ రెండు గ్రామాల కార్యదర్శిలు భూపాల్ పల్లి ఉప కార్యాలయ పరిధిలోని కాపాలా సిబ్బంది పాల్గొని గ్రామస్తులందరికీ ప్రమాద బీమా ఆరోగ్య భీమా పొదుపు కార్యక్రమం పై అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా అందరికీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ సంఘాల ప్రతినిధులు మహిళా సంఘాలు ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. బీపీఎంలు లక్ష్మీనారాయణ, శివశంకర్,రాజేష్, రాకేష్, రాజేంద్రప్రసాద్ , వెంకటేష్, ప్రశాంత్, చాంద్ మియా, బాలాజీ, సతీష్, సమ్మయ్య, రాజు, శశి కుమార్, సావు స్నేహ, నజ్రీన్, కోమటిరెడ్డి స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

--మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎన్.హెచ్.ఎం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి, ఉద్యోగుల పోరాటానికి భారత రాష్ట్ర సమితి తరఫున పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఏం హెచ్ ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా కరోనా వంటి తీవ్ర విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు అహర్నిశలు వైద్య సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. అటువంటి వైద్య సిబ్బంది సేవలను ప్రభుత్వం గుర్తించి, తగిన గౌరవం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు.

సాకులు చెప్పకుండా సమస్యలు తీర్చాలి

సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆయన హితవు పలికారు. వెంటనే ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని సమస్యలు పరిష్కారమై ఉండవచ్చని, మరికొన్ని బాకీ ఉండి ఉండవచ్చని పేర్కొంటూ... గత ప్రభుత్వంపై నెపం నెట్టి ప్రస్తుత ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకోవడం సరైన విధానం కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వమే బాధ్యత తీసుకుని సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని సూచించారు.

ప్రభుత్వం ముందు ప్రధాన డిమాండ్లు:

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల్లో ఉన్న వ్యత్యాసాలను సవరించి, సమాన న్యాయం చేకూర్చాలి.

అర్హులైన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించేందుకు (రెగ్యులరైజ్) ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి.

ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న వైద్య సిబ్బంది న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు (అక్టోబర్ 21 -- 31)



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. దేశ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఈ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 21న జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్మృతి పరేడ్ నిర్వహించి నివాళులర్పిస్తారు. జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, ప్రజలకు అవగాహన బ్యానర్లు, రక్తదాన శిబిరాలు, బైక్ ర్యాలీలు నిర్వహించనున్నారు. అలాగే, పోలీస్ సిబ్బందికి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఔత్సాహికులకు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు (అక్టోబర్ 23 లోపు ఎంట్రీల సమర్పణ) నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ తెలిపారు.

## మానసిక వికలాంగురాలిపై అత్యాచారం

**--నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష**



జయశంకర్ - భూపాలపల్లి, అక్టోబర్ 13 : మానసిక వికలాంగురాలిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడైన టేకుమట్ల మండలం మందలోరిపల్లికీ చెందిన బండి శంకర్ (55)కు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధిస్తూ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి జె .జీవన్ కుమార్ తీర్పు వెలువరించారు. 2021 నవంబర్ 28న ఇంట్లో ఒంటరిగా ఉన్న 40 ఏళ్ల మానసిక వికలాంగురాలైన మహిళపై బండి శంకర్ అత్యాచారానికి పాల్పడగా, బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి టేకుమట్ల ఎస్ఐ కె. రమణారెడ్డి కేసు నమోదు చేశారు. చిట్యాల సీఐ పి. వెంకట్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా, నేరం రుజువు కావడంతో కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు సిబ్బంది , భరోసా లీగల్ సపోర్ట్ ఆఫీసర్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రత్యేకంగా అభినందించారు.

# (సంపాదకీయం)

## ప్రజలకు జవాబుదారి కేవీఆర్

ప్రజాస్వామ్యంలో నాయకుడంటే ప్రజలను శాసించేవాడు కాదు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేవాడు. అధికారం అంటే పెత్తనం చెలాయించడం కాదు.. ప్రజలకు జవాబుదారీగా ఉండటం. పదవులు, హోదాలు శాశ్వతం కాదని, ప్రజల ఆదరాభిమానాలే నిజమైన సంపద అని నమ్మే నాయకత్వం ప్రజలకు చేరువవుతుంది. ప్రజాసేవే లక్ష్యంగా, హంగు ఆర్భాటాలకు దూరంగా ఉంటూ, ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ ముందుకు సాగడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం. ఈ తరహా ఆలోచనలతో ప్రజల కోసం పనిచేస్తానని చెబుతున్న కేవీఆర్ వైఖరి ప్రాధాన్యం సంతరించుకుంది.

ఎన్నికలలో గెలిచాననే గర్వం ఏ మాత్రం ఉండదు. సాదాసీదాగా వ్యవహరిస్తుంటారు. తన తప్పులను సైతం ఒప్పుకునే అసలు సిసలైన నాయకుడు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి. అయన నాయకత్వం, ఆలోచన విధానం సామాన్య ప్రజలకు దగ్గరగా ఉంటాయి. అధికారం ఉంటే ఇల్లు చక్కబెట్టుకోవాలనుకునే వారుంటారు. కానీ అధికారం వచ్చిన తరువాత, ఎమ్మెల్యే గా గెలిచిన కొన్ని రోజులకే తన సొంత ఇల్లును రోడ్డు విస్తరణ కోసం కూల్చి కామారెడ్డి అభివృద్ధి కి శ్రీకారంగా మలిచారు. అంతటి సామాజిక సేవ కోణం కలిగిన నాయకుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి. ఆయన మాటలు సూటిగా ఉండడం నచ్చకపోవచ్చు. కానీ అర చేతిలో వైకుంఠం చూపిస్తూ ఆశల్లో ముంచె నాయకుడు మాత్రం కాదు.

### ప్రజలే ప్రథమం.. ప్రజాసేవే ప్రధానం...

రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను వినడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం నాయకుడి ప్రాథమిక బాధ్యత. ప్రజల అవసరాలను గుర్తించి, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేసినప్పుడే నాయకుడిపై విశ్వాసం పెరుగుతుంది. ప్రజలను తమ కంటే తక్కువగా చూడటం, అధికారంతో వారిని శాసించాలనుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అందుకే ప్రజలకు అధిపతిగా కాకుండా, బాధ్యత కలిగిన నాయకుడిగా వ్యవహరించాలనే ఆలోచన అవసరం కేవీఆర్ ఆలోచనలు అదే విదంగా ఉంటాయి.

ప్రజలు తనను ఆదరించినా, ఆదరించకపోయినా వారి కోసం పనిచేయాలనే సంకల్పం నాయకుడిలో ఉండాలని అంటారు. ఎన్నికల్లో ప్రజల తీర్పు అనుకూలంగా వచ్చినప్పుడు సంబరపడటం, ప్రతికూలంగా వచ్చినప్పుడు ప్రజలకు దూరం కావడం నాయకత్వ లక్షణం కాదు. ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ, వారి సమస్యలపై స్పందిస్తూ, సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేయడమే ప్రజాసేవలో అసలైన నిబద్ధత. అటువంటి అనేక విషయాల్లో కేవీఆర్ చాలా సక్సెస్ అయ్యారు. డ్వాక్రా సంఘ మహిళలకు వడ్డీ డబ్బుల విషయం, అనేక సామాజిక అంశాలపై ఆయన ముందుండి ప్రజల గళమై నిలబడ్డారు.

### రోడ్డు కోసం ఇంటి స్థలాన్ని వదులుకున్న నాయకుడు...!

వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం నాయకత్వంలో కీలకమైన అంశం. రోడ్డు విస్తరణ లేదా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల కోసం సొంత ఇంటి స్థలాన్ని వదులుకోవడం సాధారణ విషయం కాదు. అలాంటి నిర్ణయం వెనుక ప్రజా అవసరాల పట్ల ఉన్న అవగాహన, సామాజిక బాధ్యత కనిపిస్తాయి. కేవీఆర్ తన ఇంటి స్థలాన్ని రోడ్డు కోసం వదిలిన అంశం ఈ నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకుంది.

ప్రజా జీవితంలో వ్యక్తిగత త్యాగాల ప్రస్తావనతో పాటు, వాటి ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనం కూడా ముఖ్యమే. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం. ముఖ్యంగా ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నాయకులు ప్రజా ప్రయోజనాల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడు ఇతరులకు కూడా స్ఫూర్తి కలుగుతుంది.

### హంగు.. ఆర్భాటాలకు దూరంగా...!

నేటి రాజకీయాల్లో ప్రచార ఆర్భాటాలు, హడావుడి కార్యక్రమాలు, భారీ ప్రదర్శనలు కనిపిస్తున్నాయి. అయితే, నాయకుడి పనితీరును అంచనా వేయాల్సింది ఆయన చేసే ప్రచారాన్ని బట్టి కాదు.. ప్రజల కోసం ఎంతగా పనిచేశారన్నదాన్ని బట్టి. నిరాడంబరత, ప్రజలకు అందుబాటులో ఉండటం, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం నాయకుడికి ప్రజలతో బంధాన్ని పెంచుతాయి.హంగు, ఆర్భాటాలకు దూరంగా ఉండాలనే వైఖరి ప్రజాజీవితంలో ప్రాధాన్యం కలిగినదే. కానీ నిరాడంబరతకు తోడు పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల సమస్యలపై నిరంతర స్పందన కూడా ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజాధన వినియోగంలో బాధ్యత వంటి అంశాలే నాయకుడి పనితీరుకు గీటురాళ్లుగా నిలుస్తాయి.

### మోడల్ కామారెడ్డి కోసం కేంద్ర మంత్రులతో సంప్రదింపులు...!

కామారెడ్డి అభివృద్ధిని మరో మెట్టుకు తీసుకెళ్లి, ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేవీఆర్ కృషి చేస్తున్నారు. స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు, పట్టణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు, నిధుల సమీకరణపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రులను కలుస్తూ కామారెడ్డి అభివృద్ధికి అవసరమైన సహకారం, నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఒక పట్టణం అభివృద్ధి చెందాలంటే స్థానిక అవసరాలను గుర్తించడం ఎంత ముఖ్యమో, వాటిని నెరవేర్చేందుకు ప్రభుత్వాల నుంచి అవసరమైన సహకారాన్ని పొందడం కూడా అంతే ముఖ్యం. రవాణా సదుపాయాల మెరుగుదల, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి రంగాల్లో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం ద్వారా పట్టణ ప్రగతికి బాటలు వేయవచ్చు.

# టీడీపీలోకి భారీగా చేరికలు.. వైసీపీకి మరో భారీ షాక్



అన్నమయ్య జిల్లా రాయచోటి, తెలుగు ప్రభ :మంగళవారం రోజు మధ్యాహ్నం గాలివీడు మండలం నూలువీడు గ్రామంలో వైఎస్సార్‌సీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి ప్రధాన అనుచరులుగా ఉన్న నూలివీడు గ్రామ ‾బూ నాయకులు,కార్యకర్తలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. నూలివీడు శివారెడ్డిఢఫరీద్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు పైగా టీడీపీ కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తూ, వారికి పార్టీలో సముచిత గౌరవం కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాయచోటి నియోజకవ ర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కుమార్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ శివారెడ్డి,రియాజ్,ధర్మారెడ్డి, శివారెడ ్డి,నూలివీడు మైనార్టీ నాయకుడు ఫరీద్, లక్షుమయ్య, ఉదయ్, తదితర టీడీపీ నాయకులతో పాటు మండల నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు లాభాలు రూ. 1,754 కోట్లు..

## కార్మికులకు 34 శాతం వాటా



రామగుండం (తెలుగు ప్రభ): సింగరేణి కార్మికులకు 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి 40 శాతం లాభాల వాటా కార్మికులకు చెల్లించాలని గత కొద్దిరోజులు సింగరేణి జాతీయ కార్మిక సంఘాలు ప్రాంతీయ సంఘాలు చేస్తున్న ఆందోళనలకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం స్పందించింది. ఎట్టకేలకు మంగళవారం హైదరాబాద్‌లో ఇంధన శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, గండ్ర సత్యనారాయణ రావు, రాజ్ ఠాగూర్, మట్టి రాగమయి, కోరం కనకయ్య తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించారు. సింగరేణి కార్మికులకు 34 శాతం వాటా చెల్లించనున్నట్లు ప్రకటించారు. సింగరేణి సంస్థకు రూ. 1,754 కోట్లు లాభాలు వచ్చాయని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. సింగరేణిలోని ఒక్కొక్క కార్మికునికి సగటున రూ. 1,53,912 లాభాల వాటా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా రూ. 5,500 చెల్లించనున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నం సొంతింటి కల సాకారం, మారుపేర్ల మార్పు పరిష్కారం, డిస్మిస్ కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద రీ ఎంప్లాయిమెంట్ అవకాశం, ఏరియా హాస్పిటల్‌లోనే మెడికల్ ఇన్వాలిడేషన్స్, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను సింగరేణి అధికారులకు వర్తించే విధంగా కార్మికులకు కల్పించడం, అధికారులకు పీఆర్పీ చెల్లింపు, పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు, 15 రోజుల్లో నియామక పత్రాల పంపిణీకి చర్యలు, అన్ని ఏరియాల ఆసుపత్రి అభివృద్ధి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా మార్చే అవకాశం, డీ టైప్ క్వార్టర్లను ఆధునీకరించి, నెహ్రూ హౌసింగ్ కాలనీగా అభివృద్ధి చేసే ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వం ఐఎన్‌టీయూసీ కృషి, పట్టుదలతోనే కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వరాల జల్లులు కురిపించిందని జనక్ ప్రసాద్ కార్మికులకు తెలిపారు.

# రూ.13.50 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి ఫరూక్ శంకుస్థాపన



నంద్యాల నంద్యాల పట్టణ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎమ్) పథకం కింద సుమారు రూ.13.50 కోట్లతో నందమూరి నగర్, వైఎస్సార్ నగర్ పరిధిలో చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రి మంగళవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పట్టణవాసులకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఆధునిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నాణ్యమైన అంతర్గత, ప్రధాన రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ, అందాన్ని పెంచేలా సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు ప్రజల భద్రత,రాత్రి వేళల్లో రాకపోకల సౌలభ్యం కోసం సెంట్రల్ స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థ, ప్రజలు ఆహ్లాదకర వాతావరణం పొందేందుకు అధునాతన పార్కుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, తాటికొండ మహేష్ , ప్రసాద్ రెడ్డి, గోవిందు నాయుడు , మాజీ కౌన్సిలర్ నాగార్జున, పద్మ, నారాయణ, సురేష్ రెడ్డి, కొమ్ము శ్రీహరి, సురేష్,నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ నాగభూషణం, మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# నదుల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదు



కర్నూలు, నదులు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నగర ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మంగళవారం కేసీ కెనాల్‌లోని వినాయక ఘాట్, రాజ్‌విహార్, వై. జంక్షన్, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్తను ఇష్టానుసారంగా పడేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. నదులు, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలగడమే కాకుండా దోమలు, ఈగలు వృద్ధి చెంది అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.ప్రస్తుతం కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహం లేనందున నిల్వ ఉన్న నీటిలో చెత్త వేయడం మరింత ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో, నదులు, కాలువల్లో చెత్త వేసేవారిని గుర్తించేందుకు కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఫరూక్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.




# స్వల్ప లాభాలతో ముగిసిన నిఫ్టీ..

సెప్టెంబర్ 17: ఇవాళ (గురువారం) భారతీయ స్టాక్ మార్కెట్లు రోజంతా తీవ్ర ఒడిదుడుకుల మధ్య సాగి అంతిమంగా మిశ్రమంగా ముగిశాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు, అంతర్జాతీయ మార్కెట్ సంకేతాల నేపథ్యంలో బెంచ్ మార్క్ సూచీలు పరిమిత శ్రేణిలోనే ట్రేడ్ అయ్యాయి.నిఫ్టీ 53.00 (0.23శాతం) పాయింట్లు పెరిగి 23,270.60 దగ్గర ముగియగా, సెన్సెక్స్ 21.86 (0.029శాతం) కోల్పోయి 74,314.59 దగ్గర స్థిరపడింది.ఈ ఉదయం 10:55 గంటల సమయంలో నిఫ్టీ 23,363.55 వద్ద నాటి గరిష్ఠాన్ని తాకింది. సెన్సెక్స్ కూడా 74,677.56 వద్ద గరిష్ఠానికి చేరింది. మార్కెట్‌లో లాభాల స్వీకరణ చోటుచేసుకోవడంతో ఒంటిగంట సమయంలో ఇండెక్స్‌లు క్రమంగా లాభాలను కోల్పోయాయి. సెన్సెక్స్ 74,163.95 వద్ద నాటి కనిష్ఠ స్థాయికి పడిపోగా, నిఫ్టీ 23,193.65 కనిష్ఠాన్ని తాకింది.

సెషన్ ముగిసే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి హెవీవెయిట్ షేర్ల మద్దతుతో నిఫ్టీ లాభాల్లోకి వచ్చి ముగియగా, సెన్సెక్స్ స్వల్ప నష్టంతో ముగిసింది.

రంగాల వారీ ట్రేడింగ్

హెల్త్‌కేర్, ఆటో, లైఫ్ ఇన్సూరెన్స్, ఫార్మా రంగాలు సానుకూలంగా రాణించగా.. ఓఎన్‌జీసీ, టైటాన్, ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్ వంటి షేర్లలో విక్రయాల ఒత్తిడి కనిపించింది.

# యూపీఐ ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా డబ్బులు కట్ అయ్యాయా? ఇలా చేయండి




యూపీఐలో పేమెంట్ చేస్తున్నప్పుడు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయిందా..? అయినా డబ్బులు కట్ అయ్యాయా..? ఏం చేయాలో తెలుసుకుందాం రండి.

యూపీఐ ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా డబ్బులు కట్ అయ్యాయా? ఇలా చేయండి కొన్నిసార్లు యూపీఐలో పేమెంట్స్ చేస్తున్నప్పుడు ట్రాన్సాక్షన్ ఫెయిల్ అయినా బ్యాంక్ ఖాతాలో డబ్బులు కట్ అవుతాయి. ఇది చూసి చాలా మంది కంగారు పడుతుంటారు. టెక్ నిపుణులు మాత్రం ఇదేమీ పెద్ద సమస్య కాదని, దానికి ఆందోళన అసలే అవసరం లేదని చెబుతున్నారు. విఫలమైన లావాదేవీలో కట్ అయిన డబ్బులు నిర్దిష్ట కాలపరిమితి లోపు తిరిగి ఖాతాకు బదిలీ అవుతాయని వివరిస్తున్నారు. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సొమ్ము వెనక్కు రాదు. అలాంటప్పుడు ఏం చేయాలో తెలుసుకుందాం.

మొదటి ట్రాన్సాక్షన్ విఫలం కాగానే చాలామంది రెండోసారి పేమెంట్ చేయడానికి సిద్ధమవుతారు. అది తప్పు. ఇలాంటి సమయంలో ముందు మొదటి లావాదేవీ నిజంగా ఫెయిల్ అయిందా.. లేదా? అన్నది స్పష్టంగా తెలుసుకోవాలి. దాని లేటెస్ట్ స్టేటస్‌ను గమనించాలి. ఇందుకోసం యూపీఐ యాప్‌లో లావాదేవీ ఐడీ, స్థితి, మిగతా వివరాలు చూడండి. ఆ తరువాత బ్యాంక్ బ్యాలెన్స్, బ్యాంక్ నుంచి వచ్చిన ఎస్ఎమ్ఎస్ చెక్ చేయండి.

### డబ్బులు తిరిగి ఎప్పుడు వస్తాయి..?

సాధారణంగా కట్ అయిన నగదు తిరిగి ఖాతాలో క్రెడిట్ అవ్వడానికి 1 నుంచి 5 రోజుల (బిజినెస్ డేస్) సమయం పడుతుంది. ఒకవేళ నిర్ణీత కాలం దాటినా డబ్బు వాపసు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూపీఐ సహాయ వ్యవస్థకు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చు. ఇందుకోసం ట్రాన్సాక్షన్ ఐడీ, డేట్ తదితర వివరాలు కావాలి. ఫిర్యాదు చేసినా నగదు రాకపోతే వెంటనే బ్యాంక్‌కు వెళ్లాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు పరిశీలించిన బ్యాంక్ పరిష్కారం చూపిస్తుంది.

# భారత్‌లో పెరుగుతున్న పరోక్ష ధూమపానం బాధితులు

భారత్‌లో పరోక్ష ధూమపానం తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. 1990తో పోలిస్తే 2023లో ఇతరులు వదిలిన పొగను పీల్చడం వల్ల సంభవించిన మరణాలు దాదాపు 50 శాతం పెరిగినట్లు ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. 2023లో భారత్‌లో సుమారు 3.25 లక్షల మంది పరోక్ష ధూమపానం కారణంగా మరణించినట్లు అంచనా. 1990లో ఈ సంఖ్య సుమారు 2.17 లక్షలుగా ఉంది. అంటే తాము ధూమపానం చేయకపోయినా, ఇతరుల పొగను తరచూ పీల్చే వారికి కూడా తీవ్రమైన ఆరోగ్య ముప్పు ఉందని ఈ గణాంకాలు చెబుతున్నాయి. 2023లో చైనా తర్వాత ప్రపంచంలోనే అత్యధికంగా పరోక్ష ధూమపానానికి గురైన వారి సంఖ్య భారత్‌లోనే ఉన్నట్లు నివేదిక తెలిపింది. దేశంలో సుమారు 44.4 కోట్ల మంది ఇతరులు తాగే సిగరెట్లు, బీడీలు, సిగార్లు లేదా ఇతర పొగాకు ఉత్పత్తుల నుంచి వెలువడే పొగకు గురైనట్లు అంచనా. ప్రపంచవ్యాప్తంగా 2023లో సుమారు 271 కోట్ల మంది పరోక్ష ధూమపానానికి గురయ్యారు. వీరిలో దాదాపు 76.7 కోట్ల మంది చిన్నారులు ఉన్నారు. ఇంట్లోనే కాకుండా కార్యాలయాలు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాలు, ఇతరులు ధూమపానం చేసే ప్రాంతాల్లోనూ ఈ పొగకు గురయ్యే అవకాశం ఉంటుంది.

### భారీగా పెరుగుతున్న బాధితుల సంఖ్య..

అయితే గత మూడు దశాబ్దాల్లో పరోక్ష ధూమపానానికి గురయ్యే జనాభా శాతం తగ్గినప్పటికీ, మొత్తం సంఖ్య పెరగడం గమనార్హం. భారత్‌లో వయస్సు ఆధారంగా సర్దుబాటు చేసిన పరోక్ష ధూమపానానికి గురయ్యే వారి శాతం 1990లో 43.2 శాతం ఉండగా, 2023లో 30.6 శాతానికి తగ్గింది. కానీ జనాభా పెరగడంతో పొగకు గురయ్యే వారి సంఖ్య సుమారు 37.5 కోట్ల నుంచి 44.4 కోట్లకు పెరిగింది. పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ పరోక్ష ధూమపానం కారణంగా మరణాలు పెరిగాయి. మహిళల్లో మరణాలు 1990లో సుమారు 1.13 లక్షల నుంచి 2023లో 1.56 లక్షలకు పెరగగా, పురుషుల్లో 1.04 లక్షల నుంచి 1.68 లక్షలకు చేరాయి.

### అనేక అవయవాలపై ప్రభావం..

పొగాకు పొగలోని విషపూరిత రసాయనాలు గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీర్ఘకాలంగా పరోక్ష ధూమపానానికి గురికావడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి సమస్యల ముప్పు పెరుగుతుంది. ఇప్పటికే గుండె లేదా ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిలో శ్వాస ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. చిన్నారులు కూడా దీనికి ప్రత్యేకంగా సున్నితంగా ఉంటారు. వారి ఊపిరితిత్తులు, రోగనిరోధక వ్యవస్థ ఇంకా అభివృద్ధి



చెందుతున్నందున పొగకు గురికావడం వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, ఇతర శ్వాస సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు పరోక్షంగా పొగ పీల్చడం వల్ల కూడా ఆరోగ్యపరమైన ముప్పు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

### నియంత్రించాల్సిందే..

పరోక్ష ధూమపానాన్ని నివారించడానికి ఇతరుల సమీపంలో ధూమపానం చేయకపోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఉన్న ఇళ్లు, కార్లలో పూర్తిగా ధూమపాన రహిత వాతావరణం ఉండేలా చూసుకోవాలి. ధూమపానం చేసే వారు దాన్ని మానేయడానికి వైద్య నిపుణుల సహాయం, సలహాలు, ధూమపాన విరమణ కార్యక్రమాలను ఉపయోగించుకోవడం మంచిది. పరోక్ష ధూమపానం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన పెంచడం ద్వారా కూడా పొగకు గురయ్యే వారి సంఖ్యను తగ్గించవచ్చు.

# రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కీలకమైన మార్పు..

రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కీలకమైన మార్పుకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి ఇచ్చింది. అడ్వాన్స్‌డ్ రొమ్ము క్యాన్సర్ ఉన్న కొంతమంది రోగులకు ఉపయోగించే క్యామిజెస్ట్రాంట్ అనే ఔషధానికి వేగవంతమైన అనుమతి లభించింది. హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ స్థానికంగా అభివృద్ధి చెందిన లేదా ఇతర ప్రాంతాలకు వ్యాపించిన రొమ్ము క్యాన్సర్‌లో, హార్మోన్ చికిత్సతోపాటు సీడీకే4 లేదా సీడీకే 6 నిరోధక మందులు తీసుకుంటున్న సమయంలో ఈఎస్ఆర్1 జన్యు మార్పు కనిపించిన వారికి ఈ ఔషధాన్ని ఉపయోగించవచ్చు. ఈ అనుమతి ప్రత్యేకత ఏమిటంటే, స్కాన్లలో క్యాన్సర్ మళ్లీ అభివృద్ధి చెందుతున్నట్లు కనిపించకముందే రక్త పరీక్ష ద్వారా చికిత్సకు నిరోధకత పెరుగుతోందని గుర్తించి మందును మార్చుకునే అవకాశం కల్పించడం.

### ఈస్ట్రోజెన్ ప్రేరణను అడ్డుకునేలా..

క్యామిజెస్ట్రాంట్ నోటి ద్వారా తీసుకునే ఔషధం. ఇది ఈస్ట్రోజెన్ గ్రాహకాలను లక్ష్యంగా చేసుకుని, హార్మోన్ ఆధారిత క్యాన్సర్ కణాల పెరుగుదలకు ఈస్ట్రోజెన్ ఇచ్చే ప్రేరణను అడ్డుకుంటుంది. ఈ ఔషధాన్ని అబెమాసిక్లిబ్, పాల్బోసిక్లిబ్ లేదా రిబోసిక్లిబ్ వంటి సీడీకే4, 6 నిరోధక మందుల్లో ఒకదానితో కలిపి ఉపయోగించేందుకు అనుమతి ఉంది. ఈఎస్ఆర్1 జన్యు మార్పు అనేది అరొమాటేజ్ నిరోధక మందులతో చేసే హార్మోన్ చికిత్సకు క్యాన్సర్ కణాలు నిరోధకతను పెంచుకునే మార్గాల్లో ఒకటి. వ్యాధి మొదట గుర్తించిన సమయంలో ఈ మార్పు చాలా అరుదుగా కనిపించినప్పటికీ, చికిత్స తర్వాత క్యాన్సర్ పురోగమించినప్పుడు దీని అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అమెరికా నియంత్రణ సంస్థ పేర్కొంది.

### చికిత్స నిరోధకతను గుర్తించవచ్చు..

ఈ చికిత్సలో రక్త నమూనాలోని ప్రసరణలో ఉండే క్యాన్సర్ కణాల జన్యు పదార్థాన్ని పరీక్షిస్తారు. క్యాన్సర్ కణాలు రక్తంలోకి విడుదల చేసే చిన్న డీఎన్ఏ ముక్కల్లో చికిత్సకు నిరోధకతకు సంబంధించిన జన్యు మార్పులను గుర్తించవచ్చు. మూడో దశ సెరెనా-6 అధ్యయనంలో 315 మంది హార్మోన్ రిసెప్టర్ పాజిటివ్, హెచ్‌ఈఆర్2 నెగెటివ్ స్థానికంగా అభివృద్ధి చెందిన లేదా వ్యాపించిన రొమ్ము క్యాన్సర్ రోగులను పరిశీలించారు. రక్తంలో ఈఎస్ఆర్1 మార్పు కనిపించినా స్కాన్లలో క్యాన్సర్ పురోగతి కనిపించని సమయంలో కొంతమందికి క్యామిజెస్ట్రాంట్‌తో చికిత్స మార్చారు. ఈ గ్రూపులో



క్యాన్సర్ పురోగతి చెందకుండా ఉన్న మధ్యస్థ కాలం 16 నెలలుగా ఉండగా, పాత చికిత్స కొనసాగించిన వారిలో అది 9.2 నెలలుగా నమోదైంది.

### మరిన్ని అధ్యయనాలు అవసరం..

అయితే ఈ ఔషధానికి లభించిన అనుమతి వేగవంతమైన అనుమతి కావడంతో దాని ప్రయోజనాలను నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరం. ప్రాథమిక ఫలితాలను పరిశీలించే సమయంలో మొత్తం జీవనకాలానికి సంబంధించిన సమాచారం ఇంకా పూర్తిగా అందుబాటులో లేదు. రక్తంలో ప్రసరణలో ఉన్న క్యాన్సర్ కణాల డీఎన్ఏ ద్వారా చికిత్సకు నిరోధకతను స్కాన్లలో మార్పులు కనిపించకముందే గుర్తించి చికిత్స మార్చుకునే విధానానికి ఇది తొలి నియంత్రణ అనుమతిగా పేర్కొన్నారు.

# పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడేదెలా..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్) మహిళల్లో హార్మోన్లు, జీవక్రియ, పునరుత్పత్తి వ్యవస్థలను ప్రభావితం చేసే సమస్య. ప్రపంచవ్యాప్తంగా సుమారు పది మంది మహిళల్లో ఒకరికి ఈ సమస్య ఉన్నట్లు అంచనా. క్రమం తప్పిన నెలసరి, ముఖంపై అధిక రోమాలు, మొటిమలు, బరువు పెరగడం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఇన్సులిన్ నిరోధకతతోనూ సంబంధం కలిగి ఉండడంతో జీవన నాణ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. పీసీవోఎస్‌ను పూర్తిగా తిరిగి మార్చడం అరుదుగా సాధ్యమైనప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో ఆహారం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా లక్షణాలను నియంత్రించడం, కొంతమేర ఉపశమనం పొందడం సాధ్యమవుతుంది.

### వ్యాయామం కీలకం..

పీసీవోఎస్ నియంత్రణలో శక్తి, వ్యాయామం ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బరువులు ఎత్తడం వంటి శక్తి కలిగే వ్యాయామాల వల్ల కండరాలు రక్తంలోని చక్కెరను మెరుగ్గా గ్రహిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడడం, అండోత్సర్గం క్రమబద్ధం కావడం, పురుష హార్మోన్ల స్థాయిలు తగ్గడం, సంతానోత్పత్తి మెరుగుపడడం, బరువు, పొట్ట చుట్టూ పేరుకునే కొవ్వు నియంత్రణలోకి రావడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. రోజువారీ ఆహారం కూడా పీసీవోఎస్ లక్షణాలపై ప్రభావం చూపుతుంది. తినే ఆహారం రక్తంలో చక్కెర స్థాయులతోపాటు హార్మోన్ల ఉత్పత్తి, అండోత్సర్గం, బరువు నియంత్రణ, శరీరంలో వాపు వంటి అంశాలను ప్రభావితం చేస్తుంది. శారీరక



శ్రమకు అనుగుణంగా తగినంత ప్రోటీన్, పీచు అధికంగా ఉండే ఆహారం, సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. అదే సమయంలో చక్కెర కలిగిన పానీయాలు, అత్యధికంగా శుద్ధి చేసిన ఆహారాలు, శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్లను పరిమితం చేయడం మంచిది.

### జీవనశైలి మార్పులు అవసరం..

వైద్యుల మార్గదర్శకత్వంలో ఆహారం, వ్యాయామం, జీవనశైలిలో మార్పులను పాటిస్తే నెలసరి మరింత క్రమబద్ధం కావడం, అండోత్సర్గం మెరుగుపడడం, పురుష హార్మోన్ల స్థాయిలు తగ్గడం, సంతానోత్పత్తి మెరుగుపడడం, శక్తి స్థాయిలు పెరగడం, బరువు నియంత్రణ సులభం కావడం వంటి మార్పులు కనిపిస్తాయి. అయితే ప్రతి మహిళలో ఫలితాలు ఒకే విధంగా ఉండవు. సమస్య తీవ్రత, శరీర పరిస్థితి వంటి అంశాలను బట్టి మార్పులు కనిపించే సమయం కూడా భిన్నంగా ఉంటుంది.

### ఎన్ని రోజులు పడుతుంది..

సాధారణంగా రెండు నుంచి ఆరు వారాల్లో రక్తంలో చక్కెర నియంత్రణ, శక్తి స్థాయిల్లో మార్పులు కనిపిస్తాయి. ఎనిమిది నుంచి పన్నెండు వారాల్లో బరువు, శరీర నిర్మాణంతోపాటు హార్మోన్లలో, నెలసరి క్రమంలో మార్పులు వస్తాయి. మూడు నుంచి ఆరు నెలల్లో సంతానోత్పత్తి, చర్మ సమస్యలు, ఇన్సులిన్ నిరోధకత, బరువు నియంత్రణ వంటి అంశాల్లో మెరుగుదల కనిపించే అవకాశం ఉంటుంది. శక్తి వ్యాయామం ప్రారంభించేవారు తమ శారీరక సామర్థ్యం, అలసట స్థాయికి అనుగుణంగా సులభమైన వ్యాయామాలతో మొదలుపెట్టాలి. వారానికి చేసే వ్యాయామం తీవ్రతను అవసరాన్ని బట్టి మార్చుకోవాలి. శక్తి వ్యాయామంతోపాటు నడక లేదా ఇతర శారీరక కదలికలను కలపడం, తగిన విశ్రాంతి, నిద్రకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా అవసరం. పీసీవోఎస్ పూర్తిగా తగ్గిపోవడం అరుదైనా, సరైన వైద్య మార్గదర్శకత్వంతో లక్షణాలను దీర్ఘకాలం నియంత్రించుకోవడం సాధ్యమవుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# రణబాలి సెన్సార్ టాక్.. ఓ క్లారిటీ వచ్చేసింది




ఇందులో ఒక చిన్న ట్విస్ట్ ఉంది. సెప్టెంబర్ చివర్లో విడుదల చేసిన 'రణబాలి' టీజర్‌లో హింస ఎక్కువగా ఉండటంతో పూర్తి సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ వస్తుందని అప్పట్లో కామెంట్స్ వచ్చాయి. దీఎ: వీ్రాతీఖంష్త్రుత్ప్ర। 13 ాష్ 2026 12:15ాావీ ాష్త్రుతీవ: రణబాలి సెన్సార్ టాక్.. ఓ క్లారిటీ వచ్చేసింది కొన్ని సినిమాల ట్రైలర్లు చూసినప్పుడు అవి థియేటర్లలో ఎంత సీరియస్ గా ఉంటాయో అనే అంచనాలు రావడం కామన్. విజయ్ దేవరకొండ 'రణబాలి' విషయంలోనూ అదే జరిగింది. బ్రిటిషర్ల దారుణాలు, కరువు పరిస్థితులు, హీరో పోరాటం.. ప్రమోషనల్ వీడియోల్లో ఇవన్నీ చాలా రా వైల్డ్ టోన్‌లో చూపించారు. దాంతో సినిమా పెద్దవాళ్లకే పరిమితమవుతుందేమో అనే సందేహం వచ్చింది. కానీ ఇప్పుడు సెన్సార్ దగ్గర నుంచి వచ్చిన టాక్ ఆ అంచనాను కొంత మార్చేలా ఉంది.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. ఇందులో ఒక చిన్న ట్విస్ట్ ఉంది. సెప్టెంబర్ చివర్లో విడుదల చేసిన 'రణబాలి' టీజర్‌లో హింస ఎక్కువగా ఉండటంతో పూర్తి సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ వస్తుందని అప్పట్లో కామెంట్స్ వచ్చాయి. అయితే ఇప్పుడు పూర్తి సినిమాకు 'యూ/ఏ' సర్టిఫికెట్ వచ్చిందని, ఎలాంటి కట్స్ సూచించలేదని సమాచారం. టీజర్ చూసి అంచనా వేసిన దానికి భిన్నంగా ఇప్పుడు సెన్సార్ టాక్ వినిపిస్తోంది.

# నితిన్ కొత్త హీరోయిన్ చాలా స్ట్రిక్ట్ అండోయ్..

నితిన్ కొత్త హీరోయిన్ చాలా స్ట్రిక్ట్ అండోయ్.. యంగ్ హీరో నితిన్ కొత్త సినిమా అలియాస్ రుక్మిణి నుంచి ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చింది. ఇన్నాళ్లూ ఆ సినిమాలో రుక్మిణి రోల్ లో ఎవరు నటిస్తున్నారనే సస్పెన్స్ ఉండగా.. రీసెంట్ గా దానికి చెక్ పడింది. బాలీవుడ్ నటి ఆఫియా సయ్యద్ ను ఆ మూవీ హీరోయిన్ గా పరిచయం చేస్తూ మేకర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. అయితే అందులో ఆమెను చూపించిన విధానం స్పెషల్ గా నిలిచింది. అందులో రుక్మిణి చాలా స్ట్రిక్ట్ టీచర్ గా కనిపిస్తోంది.పీపుల్ మీడియా 'గరివిడి లక్ష్మి'.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. నితిన్ హీరోగా నటిస్తున్న ఆ సినిమాను నేచురల్ స్టార్ నాని సమర్పిస్తున్నారు. యునానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై దీప్తి గంటా రూపొందిస్తున్నారు. దండోరా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మురళీకాంత్ దేవసోత్ ఆ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 4న ఆ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పుడు ఆఫియా సయ్యద్ ను రుక్మిణిగా ఇంట్రడ్యూస్ చేశారు మేకర్స్. ఆమె ఓ స్కూల్ లో టీచర్ గా కనిపించారు. అయితే మామూలు టీచర్ లా కాకుండా.. విద్యార్థులను డిసిప్లెన్ లో పెట్టే విషయంలో చాలా స్ట్రిక్ట్ గా ఉంటారు. ఆమెను చూసి విద్యార్థులు భయపడుతుంటారు. ఆమెను ఏకంగా డెవిల్, హిట్లర్, హోంవర్క్ పోలీస్ అని అంతా పిలుచుకుంటారు. దీన్ని బట్టి రుక్మిణి ఎంత స్ట్రిక్ట్ గా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ాశ్రీంశీ =ఖుం – 'ఈచీఈ రిటర్న్స్ ' రిలీజ్ డేట్ వచ్చేసింది... ాంజవతీఅంవఎవత్ విద్యార్థులు వేసిన ఓ బొమ్మను చూసిన రుక్మిణి వెంటనే కోప్పడదు. దానిపై తన పేరు రాసి అందరినీ ఆశ్చర్యపరుస్తారు. ఆ సీన్ ఆమె రోల్ ను ఇంట్రెస్టింగ్ గా




చూపిస్తోంది. మరోవైపు పాఠశాలలో ఖాళీ సమయంలో పుస్తకాలు, నవలలు చదువుతూ కనిపిస్తున్నారు. బయటకు చాలా స్ట్రిక్ట్ గా కనిపించే రుక్మిణికి పుస్తకాలంటే ఇష్టమనే విషయాన్ని కూడా ఆ వీడియోలో చూపించారు. దీంతో ఆమె పాత్రలో మరో యాంగిల్ ఉన్నట్లు తెలుస్తోంది. వీడియోలో ఆఫియా సయ్యద్ లుక్, ఆమె యాక్టింగ్ ఆకట్టుకునేలా ఉన్నాయి. అందంగా కనిపిస్తూనే స్ట్రిక్ట్ టీచర్ రోల్ కు సరిపోయేలా ఉంది. దీంతో తెలుగులో ఆమె ఫస్ట్ మూవీ ఎలా ఉండబోతుందనే ఇంట్రెస్ట్ పెరుగుతోంది. ఇప్పటికే నితిన్ రోల్ ను పరిచయం చేస్తూ విడుదల చేసిన వీడియోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు హీరోయిన్ పాత్రను కూడా పరిచయం చేయడంతో సినిమాపై మరింత హైప్ పెరుగుతోంది. సినిమాలో నితిన్ కూడా స్కూల్ లో టీజర్ గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ాశ్రీంశీ =ఖుం – 'రాకా' వల్లే ఆఫర్లన్నీ వదిలేస్తుందా..? మరి స్ట్రిక్ట్ టీచర్ గా కనిపిస్తున్న రుక్మిణి, హీరో మధ్య ప్రేమ ఎలా మొదలవుతుందనే విషయాలు తెలియాలంటే సినిమా విడుదలయ్యే వరకు వేచి చూడాలి.

# పూజా హెగ్డే బర్త్‌డే స్పెషల్..

## అందంతో కట్టిపడేస్తున్న బ్యూటీ!

లీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈరోజు తన 36వ పుట్టినరోజును ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. దీఎ: మీఖంష్త్రుబ =వంంఎ । 13 ాష్ 2026 4:13ాావీ ాష్త్రుతీవ: పూజా హెగ్డే బర్త్‌డే స్పెషల్.. అందంతో కట్టిపడేస్తున్న బ్యూటీ! టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈరోజు తన 36వ పుట్టినరోజును ఎంతో వేడుకగా జరుపుకుంటున్నారు. టాలీవుడ్ నుంచి కోలీవుడ్, బాలీవుడ్ వరకు తన అందం, అద్భుతమైన డ్యాన్స్‌తో మిలియన్ల మంది అభిమానుల మనసులను గెలుచుకున్న ఈ భామకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా పూజా హెగ్డే ఫ్యాషన్ లుక్స్, విశేషాలు ఇప్పుడు చూద్దాం.. పిక్స్, వీడియోలతో నెట్టింట హంగామా: బర్త్‌డే సందర్భంగా పూజా హెగ్డే షేర్ చేసిన గ్లామరస్ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో బోట్ పై బ్లూ అండ్ వైట్ డ్రెస్సులో దిగిన పిక్స్, నిర్మూహ బ్రాండ్ బేబీ పింక్ గౌనులో మెరిసిన రాయల్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. ఇక మినిమలిస్ట్ వైట్ బ్లౌజ్, క్లాసిక్ డెనిమ్ జీన్స్‌లో పూజ ఫ్యాషన్ శైలి 'బ్యూటీ ఇన్ సింప్లిసిటీ'కి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్‌గా నిలిచింది. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. హీరోల స్పెషల్ విషెస్: దుల్కర్ సల్మాన్, వరుణ్ ధావన్ వంటి స్టార్ హీరోలు పూజా హెగ్డేకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలిపారు. రాబోయే 'శ్రీ శ్రీ' చిత్రంలో కలిసి నటిస్తున్న దుల్కర్ సల్మాన్ శుభాకాంక్షలు తెలుపుతూ.. "పూజ కేవలం ఫన్ కో-యాక్టర్ మాత్రమే కాదు, ఒక గ్రేట్ గేమర్, ఆడియోఫైల్, కెమెరాలు, సినిమాలు, మ్యూజిక్ గురించి మాట్లాడే ఫెలో నెర్డ్" అని ప్రశంసించారు. ఇక బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ సరదాగా విషెస్ చెబుతూ తమ బాండింగ్‌ను పంచుకున్నారు.



# 'ఈచీఈ రిటర్న్స్ ' రిలీజ్ డేట్ వచ్చేసింది..

ఈచీఈ రిటర్న్స్ రిలీజ్ డేట్ వచ్చేసింది... 'పెళ్లిచూపులు' సినిమాతో దర్శకుడిగా కెరియర్ ను స్టార్ట్ చేసిన తరుణ్ భాస్కర్ మొదటి సినిమాతోనే నేషనల్ అవార్డు ను అందుకున్నాడు. ఆ తర్వాత చేసిన 'ఈ నగరానికి ఏమైంది' మూవీలో చిన్నప్పటి నలుగురి ఫ్రెండ్స్ ప్రయాణం ఎలా మొదలైంది. వాళ్ల కలలేంటి?వాళ్ల మధ్య వచ్చిన గొడవలేంటి? అనేది ఇప్పటి యూత్ కి కనెక్ట్ అయ్యేలా చాలా క్లారిటీ గా తెరకెక్కించారు. విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, సాయి సుశాంత్ రెడ్డి, వెంకటేష్ కాకుమాను ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ని అందించింది...ఇప్పటికి ఈ మూవీని రిపిటెడ్ గా చూసే ప్రేక్షకులు ఉన్నారు. గత కొన్ని రోజుల క్రితం వరకు తరుణ్ భాస్కర్ ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రేక్షకులు ఈ సినిమాకి సీక్వెల్ ఎప్పుడొస్తుంది అంటూ అతన్ని అడిగేవారు. పీపుల్ మీడియా 'గరివిడి లక్ష్మి'.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. రిలీజ్ డేట్ క్లారిటీ... నిజానికి తరుణ్ భాస్కర్ డైరెక్షన్ ను పక్కన పెట్టి నటన మీద ఎక్కువగా ఫోకస్ చేస్తున్నాడు. దానికి తగ్గట్టుగానే కొన్ని మంచి క్యారెక్టర్స్ ను చేశాడు. ప్రేక్షకుల్లో ఈ నగరానికి ఏమైంది సినిమా సీక్వెల్ కి ఉన్న క్రేజ్ ను వాడుకుంటూ మరోసారి తను మెగా ఫోన్ పట్టాడు. 'ఈ చీ ఈ రిటర్న్' పేరుతో ఈ మూవీ స్టార్ట్ చేశాడు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్ బ్యానర్స్ మీద ఈ మూవీ తెరకెక్కుతుండటం విశేషం... ఈ సినిమా కోసం కొన్ని నెలలుగా వెయిట్ చేస్తున్న ప్రేక్షకుల నిరీక్షణకు తెరదించుతూ మేకర్స్ నవంబర్ 19వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోందంటు రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు... సీక్వెల్ లో విశ్వక్ సేన్, అభినవ్ గోమట్టం, శ్రీనాథ్ మాగంటి, వెంకటేష్ కాకుమాను ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఫస్ట్ పార్ట్ లో కార్తీక్ క్యారెక్టర్ లో కనిపించిన సాయి సుశాంత్ రెడ్డి ఈ మూవీలో చేయడం లేదు. అతని ప్లేసులో శ్రీనాథ్ మాగంటి చేస్తున్నాడు. వివేక్ సాగర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా పాటలు బాగా వచ్చాయని మేకర్స్ కాన్ఫిడెంట్ ను వ్యక్తం చేస్తున్నారు.






# రాకా' వల్లే ఆఫర్లన్నీ వదిలేస్తుందా..?

అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న 'రాకా' సినిమాలో దీపికా పదుకునే మెయిన్ లీడ్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. రాకాలో దీపికా కాకుండా మరో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ కూడా నటిస్తున్నారనే వార్తలు చాలా నెలలుగా వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు అట్లీ అండ్ టీం నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. ముఖ్యంగా ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు కన్ఫర్మేషన్ రాలేదు. సినిమాలో వారిద్దరి ప్రజెన్స్ దాదాపుగా కన్ఫర్మ్ అని అంతా అంటున్నారు. సినిమా విడుదల సమయంలో అయినా వీరి పాత్రల గురించి ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. అట్లీ సినిమా, అదీ అల్లు అర్జున్ నటిస్తున్న సినిమా కావడంతో రాకా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. కనుక మృణాల్ ఠాకూర్ చిన్న పాత్రలో కనిపించినా మంచి గుర్తింపు వస్తుందనే విశ్వాసంతో ఉన్నట్లు తెలుస్తోంది.- జాన్వీ-రష్మిక తర్వాత మార్ఫింగ్ వేధింపుల బాధితురాలు మృణాల్ ఠాకూర్ కొత్త సినిమా... ఇటీవల ఒక మీడియా చిట్‌చాట్‌లో మృణాల్ తన కొత్త ప్రాజెక్ట్‌ల గురించి స్పందించింది. కొత్తగా ఈ మధ్య కాలంలో సినిమాలకు ఓకే చెప్పలేదు. అంతకు ముందు కమిట్ అయిన సినిమాలనే చేస్తున్నాను. మంచి కథల కోసం వెయిట్ చేస్తున్నాను, తప్పకుండా ఈసారి మంచి కథతో, మంచి పాత్రతో రావాలని అనుకుంటున్నాను అని మృణాల్ చెప్పుకొచ్చింది.

# మరో మిస్టిక్ థ్రిల్లర్ లో ఆది సాయి కుమార్...

క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి మెప్పిస్తున్న నటుడు సాయికుమార్... తన తనయుడిగా ఇండస్ట్రీ కి ఎంట్రీ ఇచ్చిన 'ఆది సాయికుమార్' మొదటి మూవీతోనే ఆకట్టుకున్నాడు. మరో మిస్టిక్ థ్రిల్లర్ లో ఆది సాయి కుమార్... హీరోగా, విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి మెప్పిస్తున్న నటుడు సాయికుమార్... తన తనయుడిగా ఇండస్ట్రీ కి ఎంట్రీ ఇచ్చిన 'ఆది సాయికుమార్' మొదటి మూవీతోనే ఆకట్టుకున్నాడు. కెరియర్ మొదట్లో వరుసగా లవ్ స్టోరీలను చేస్తూ కొన్ని సక్సెస్ లను సాధించాడు. మధ్యలో ఆయన చేసిన సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేకపోయాయి. దాంతో ఆయన జానర్ మార్చి గత సంవత్సరం 'శంభాల' అనే మిస్టిక్ థ్రిల్లర్ తో




ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. చాలా రోజుల తర్వాత ఆది సాయికుమార్ కి హిట్ రావడంతో అతని అభిమానులతో పాటు ప్రేక్షకులు సైతం ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి క్రమంలోనే ఇప్పుడు ఆయన మరో మిస్టిక్ థ్రిల్లర్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.. పీపుల్ మీడియా 'గరివిడి లక్ష్మి'.. ఈసారి క్లియర్ టార్గెట్ తోనే.. త్రిశూల్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రశాంత్ జి రుద్రప్ప ప్రొడ్యూసర్ గా ప్రొక్షన్ నెంబర్ 3 పేరుతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మూవీ రూపొందుతుంది. రీసెంట్ గా ఈ మూవీ నుంచి ఒక పోస్టర్ రిలీజ్ అయింది. 'నవరసన్' దర్శకత్వంలో ఎక్స్ట్రార్డినరీ విజువల్స్ తో ఈ మూవీ తెరకెక్కుతోంది.